www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 19 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 12,ఆదివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 19 | Rangareddy | Editor : Yela Purushotham | 12,Sunday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నరసింహారాజు సూచనలు.. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు సూచించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుర్తుతెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని రహస్యంగా ఉంచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయని, అందువల్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైనపుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరిత రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## నగరనిజం జిల్లా అనుబంధం

## జ్యోతిబాపూలే గొప్ప సామాజికవేత్త - బీఆర్ఎస్ నేత కోలన్ ప్రదీప్ రెడ్డి-

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు**

**పూలేకు ఘనంగా నివాళి అర్పించిన ప్రదీప్ రెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్, దేవరపల్లి బుచ్చిరెడ్డి, రాచమల్ల జయసింహ**

**మహత్మ జ్యోతిబాపూలేకు ఘనంగా నివాళి అర్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(నగరనిజం ప్రతినిధి): దివంగత మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సామాజిక వేత్త అని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి పూలే చేసిన కృషి ఎనలేనిది అని ప్రదీప్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం నాడు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కలెక్టర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, అపార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, చిన్న గండు రాజేందర్, రాచమల్ల జయసింహ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాచమల్ల రమేష్, చిలకమర్రి పరంధాములు, రాఘవేందర్, గుంటి చరణ్, మురళి గౌడ్ తదితర నేతలు పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన.... కోలన్ ప్రదీప్ రెడ్డి సామాజిక న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరూ పూలే చూపిన మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. జ్యోతిబాపూలే ఆశయాలను సాధించడానికి యువత నడుం బిగించాలని ప్రదీప్ రెడ్డి పిలుపునిచ్చారు.

### ఎమ్మార్పీఎస్ నేతల నివాళి

మరోవైపు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, జిల్లా సీనియర్ నేతలు కొత్తూరు రమేష్ మాదిగ, రాచమల్ల చిట్టిబాబు మాదిగ, మంగలారం రత్నం మాదిగ, చిన్న గండు భాస్కర్ మాదిగ తదితర నేతలు సైతం అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సైతం పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాధిస్తాం... సాధిస్తాం జ్యోతిబాపూలే ఆశయాలు సాధిస్తాం... అమర్ రహే అమర్ రహే మహాత్మ జ్యోతిబాపూలే అమర్ రహే అంటూ ఎమ్మార్పీఎస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో బండి రమేష్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ ఆంజనేయ నగర్ చౌరస్తాలో మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బండి రమేష్, అనంతరం మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్యా విస్తరణ కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అమలు ద్వారా నిజమైన సామాజిక న్యాయం సాధించే దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణ, బీసీ నాయకులు చిలుక ప్రకాష్, నారాయణ, సూర్యనారాయణ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, గౌరవభావంతో సాగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం

**పూలే కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



నగర నిజం ఏప్రిల్ 11 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో 'హైడ్రా' మెగా ఆపరేషన్

**రూ. 15 వేల కోట్ల విలువైన 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**ఐలాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత**

**గెస్ట్ హౌస్‌లు, ఫామ్ హౌస్‌లు నేలమట్టం**

**పేదలు భయపడొద్దు**

**కేవలం కబ్జాదారులపైనే చర్యలు: అధికారులు**



నగర నిజం సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 11సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్,నగర శివార్లలో భూ కబ్జాదారుల గుండెల్లో 'హైడ్రా' వణుకు పుట్టించింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో శనివారం ప్రభుత్వం చారిత్రాత్మకమైన భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. హైడ్రా నేతృత్వంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో నిర్వహించిన ఈ దాడిలో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి బహిరంగ మార్కెట్ విలువ దాదాపు రూ. 15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.?

### భారీ బందోబస్తు..కఠిన చర్యలు

కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విక్రయిస్తున్న ముఠాల ఆటకట్టించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఐలాపూర్ సర్వే నంబర్ 1 నుండి 220 వరకు ఉన్న భూముల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేశారు. ముఖ్యంగా ముఖీం కుటుంబానికి చెందిన గెస్ట్ హౌస్, ఫామ్ హౌస్‌తో పాటు అనుమతులు లేని ఇతర పక్కా కట్టడాలను అధికారులు నేలమట్టం చేశారు.?

### పేదలకు భరోసా.. కబ్జాదారులకు హెచ్చరిక

ఆపరేషన్ సమయంలో స్థానిక ప్రజలు ఆందోళన చెందకుండా అధికారులు మైకుల ద్వారా స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలు, సామాన్యులకు ఎలాంటి ముప్పు లేదని, కేవలం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న భూమి చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

### కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనే కారణం

2013లో హైకోర్టు ఇచ్చిన 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఉత్తర్వుల ప్రకారం ఈ భూమి స్వరూపాన్ని మార్చకూడదు. అయితే, కొందరు వ్యక్తులు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ అక్రమ లావాదేవీలు, నిర్మాణాలు కొనసాగించడంతో ప్రభుత్వం ఈ మెగా ఆపరేషన్‌కు పూనుకుంది. మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలకు గురైన ప్రాంతాలను మినహాయించి, మిగిలిన 861 ఎకరాలను ప్రస్తుతం భద్రపరిచారు. తుది తీర్పు వచ్చే వరకు ఈ భూమిని కాపాడటమే హైడ్రా లక్ష్యమని అధికారులు వెల్లడించారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

# మేడ్చల్‌లో గంజాయి పట్టివేత -ఇద్దరు నిందితులు అరెస్ట్

## మేడ్చల్ వద్ద వాహన తనిఖీల్లో 60.792 కిలోల గంజాయి స్వాధీనం




మేడ్చల్, ఏప్రిల్ 10 (నగరనిజం): మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. శుక్రవారం మేడ్చల్ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ జి. సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నం.6, కండ్లకోయ వద్ద తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న టాటా ఇండిగో కారును ఆపి తనిఖీ చేయగా, అందులో గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం గజపతి ప్రాంతం నుంచి మహారాష్ట్ర వైపు గంజాయి రవాణా చేస్తున్న సమయంలో వీరు పట్టుబడ్డారు. నిందితులను షేక్ షాహెద్ ముజాహిద్ (19), అమన్ ఖాన్ (20)గా గుర్తించారు.వారి వద్ద నుంచి మొత్తం 60.792 కిలోల గంజాయి ,టాటా ఇండిగో కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# మేడ్చల్ మైసిరెడ్డిపల్లిలో గ్యాస్ కొరత మహిళల ఆగ్రహం



మేడ్చల్ ఏప్రిల్10 (నగర నిజం) ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు, మైసిరెడ్డిపల్లి గ్రామంలో నెల రోజులుగా వంట గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుకింగ్ చేసినా సరఫరా లేకపోవడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపించిన గ్రామ మహిళలు, ఖాళీ సిలిండర్లతో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. పిల్లలకు సమయానికి భోజనం పెట్టలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే గ్యాస్ సరఫరా పునరుద్ధరించకపోతే ఏజెన్సీ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి-రాచమల్ల సిద్దేశ్వర్

**లంగర్ హౌస్ బాపు ఘాట్ వద్ద కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధేశ్వర్**

**జ్యోతిబాపూలే తో పాటు బాపూజీ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత సిద్ధేశ్వర్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(నగరనిజం ప్రతినిధి):కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ అధ్యక్షుడు రాచమల్ల సిద్ధేశ్వర్ డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమెరికా భారత్ వానిజం ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత యువజన కాంగ్రెస్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నాడు రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లంగర్ హౌస్ లోని బాపు ఘాట్ వద్ద కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ అధ్యక్షుడు రాచ మల్ల సిద్దేశ్వర్.... మోడీ ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందంతో రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్నదాతల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా సరే తక్షణమే అమెరికా భారత్ వాణిజ ఉప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని రాచమల్ల సిద్దేశ్వర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత్ అమెరికా వాణిజ్యం ఒప్పందాన్ని రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన ప్రకటించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాలపై రైతులను చైతన్యవంతం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మోడీ ప్రభుత్వ తప్పుడు విధానాలపై పోరాటాలు కొనసాగించాలని సిద్దేశ్వర్ పిలుపునిచ్చారు. దివంగత మహాత్మ జ్యోతిబాపూలే జయంతి రోజును పురస్కరించుకొని బాపు ఘాట్ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష చేపట్టడం అభినందనీయమని రాచమల్ల సిద్దేశ్వర్ ప్రశంసించారు.

**జ్యోతిబాపూలేకు సిద్ధేశ్వర్ ఘన నివాళి**

మరోవైపు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని బాపు ఘాట్ వద్ద జ్యోతిబాపూలే చిత్రపటానికి రాచమల్ల సిద్దేశ్వర్ తో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలు పూలమాలలు ఘనంగా నివాళి అర్పించారు. అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మహాత్మ జ్యోతిబాపూలే అలుపెరుగని పోరాటం కొనసాగించారని సిద్దేశ్వర్ ప్రశంసించారు. యువజన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల సాధన కోసం కంకణ బద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పూలే ఆశయాల సాధనకు గ్రంథాలయాలు అవసరం

## -హయత్‌నగర్‌లో జయంతి వేడుకలు-





హయత్‌నగర్, ఏప్రిల్ 11(నగర నిజం): మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా హయత్‌నగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు బీసీ హాస్టల్‌లో కూడా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పూలే గొప్ప సంఘ సంస్కర్తగా సమాజ అభివృద్ధికి చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. మహిళా విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడిగా సావిత్రిబాయి పూలేకు విద్యాబోధ చేసి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారని గుర్తు చేశారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా సమాజంలో మార్పుకు దారితీశారని తెలిపారు. ప్రతి బీసీ సంక్షేమ హాస్టల్, గురుకుల పాఠశాలలు, కళాశాలలో పూలే పేరుమీద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టాలని కోరారు. డా. మక్ల, డా. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పూలే గొప్ప తత్వవేత్త, రచయితగా నిలిచారని, ఆయన రచించిన “గులాం గిరీ” పుస్తకం సమాజంలో చైతన్యాన్ని పెంచిందని తెలిపారు. పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, హాస్టల్ సంక్షేమ అధికారి, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకం-ఎర్ర శ్రీహరి గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 11 (నగర నిజం): సామాజిక సమానత్వం, విద్యా హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూలే ఆలోచనలు ఇప్పటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. వెనుకబడిన వర్గాలకు విద్య అందించడమే నిజమైన సామాజిక మార్పుకు దారితీస్తుందని ఆయన చెప్పిన సిద్ధాంతాలు నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పూలే చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, బీసీ వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తామని ఎర్ర శ్రీహరి గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన





ఎల్బీ నగర్, ఏప్రిల్ 11 (నగర నిజం): బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, అనిల్ చౌదరి, భారస పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళలు, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్, ఎల్‌బీ నగర్‌లో పూలే జయంతి వేడుకలు





ఎల్బీనగర్, ఏప్రిల్ 11 (నగర నిజం): మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ సరూర్‌నగర్, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూలే సమాజంలో సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బేరా బాలకిషన్, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, ఆకుల అరవింద్ పాల్గొన్నారు. ఎల్‌బీ నగర్‌లో మేడిగ శ్రీధర్, శనిగరపు స్వామి, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

12 ఆదివారం,ఏప్రిల్,2026

# పాత తాండూర్ అంబేద్కర్ పార్కులో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 11 : ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకొని పాత తాండూరు అంబేద్కర్ పార్కులో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు జుంటిపల్లి వెంకటేష్, దివిటి ఎల్లప్ప, మహమ్మద్ షఫీ, బిఆర్ఎస్ పట్టణ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరటి హన్మంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ తదితరులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ 1827 సంవత్సరంలో సత్తార్ జిల్లా మహారాష్ట్రలో జన్మించిన పూలే అంటరానితనం,కుల వివక్షతపైన, బాలికల విద్య కొరకు ఎంతగానో కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలేను వివాహం చేసుకుని భారత దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దారన్నారు. 1872 సంవత్సరంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి"సత్యశోధక్ సమాజ్"ను స్థాపించారన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన సంఘసంస్కర్త పూలే అని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని మహిళా విద్య కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు దక్కే వరకు నిజమైన స్వాతంత్రం సిద్ధించదని మహాత్మా జ్యోతిరావు పూలే దృఢంగా విశ్వసించారన్నారు. 1848 సంవత్సరంలో భారత దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను పూణేలో స్థాపించారన్నారు. సమానత్వం, విద్యావ్యాప్తి, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం శివకుమార్, నీరటి బాలకృష్ణ, నీరటి రమేష్, జుంటిపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్‌లో మలబార్ బంగారం వజ్రాల ఆభరణాల దుకాణం ప్రారంభం సినీనటి కరీనా కపూర్ ఖాన్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ రోడ్ నెంబర్ 10లో ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ బంగారం వజ్రాల ఆభరణాల కొత్త దుకాణాన్ని ప్రముఖ సినీనటి కరీనా కపూర్ ఖాన్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీనా కపూర్ ఖాన్ మాట్లాడుతూ, 1993లో ఎం.పీ. అహమ్మద్ స్థాపించిన ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. అనేక దేశాలలో వందల సంఖ్యలో దుకాణాలతో విస్తరించి, వినియోగదారులకు నాణ్యత, స్వచ్ఛతకు హామీ ఇస్తోందన్నారు. సాంప్రదాయ మరియు ఆధునిక రూపకల్పనలలో బంగారం, వజ్రాల ఆభరణాలు విస్తృతంగా అందుబాటులో ఉండటంతో పాటు, సరసమైన ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. హాల్‌మార్క్ బంగారం, ప్రమాణిత వజ్రాలు, మార్పిడి సదుపాయాలు వినియోగదారులకు మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యానికి కరీనా కపూర్ ఖాన్ అభినందనలు తెలియజేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలు ఈ దుకాణాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న ప్రత్యేక అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. దుకాణం ప్రతిరోజూ ఉదయం నుండి రాత్రి వరకు పనిచేస్తుందని తెలిపారు.

# దోమల బెడదపై చర్యలు... చైతన్యపురిలో ఫాగ్గింగ్ బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో








ఎల్బీనగర్, ఏప్రిల్ 11 (నగర నిజం): దోమల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తన సొంత నిధులతో చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్, సాయి నగర్ కాలనీలలో ఫాగ్గింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో కాలనీలలో దోమల ఉద్ధృతి తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాత్ నగర్ కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి, సాయి నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ చారి, బీఆర్ఎస్ నాయకులు జలంధర్, పులి కిరణ్, నరేష్, శ్రీధర్, గణేష్, మహేష్, నాగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతిపై డిఈవో విచారణ



రాయికల్ ఏప్రిల్ 11 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ లో మృతి చెందిన పదో తరగతి విద్యార్థి కుటుంబాన్ని జిల్లా విద్యాధికారి రాము శనివారం పరామర్శించారు. భాదిత కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థి మృతి పై విచారణ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వీరి వెంట మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, నాయకులు తలారి రాజేష్, దొంగ ప్రణయ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు బన్న తదితరులున్నారు.

**డిప్యూటేషన్ ఇవ్వాలని ఉపాధ్యాయుల వినతి**

పాఠశాలలోని ఉపాధ్యాయులు మండల విద్యాధికారి రాఘవులుకు వినతి పత్రం అందజేశారు. మంచిగా పని చేసిన ప్రధానోపాధ్యాయునిపై ఆరోపణలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలలో ఈ పాఠశాలలో పని చేయడం ఇబ్బందిగా మారినందున మాకు డిప్యూటేషనుపై వేరే పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి కి నివేదించాలని కోరారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తూప్రాన్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రెటరీ శివ గౌడ్ హాజరు పూలేకు ఘన నివాళులు

**పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బీసీ నాయకుల సమక్షంలో నివాళులర్పణ**



మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్: మున్సిపల్ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం రాష్ట్ర సెక్రెటరీ మరియు కేశవ అసోసియేషన్ అధ్యక్షుడు శివ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జయంతి సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న లింగం మల్లికార్జున్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హిమాపురం వెంకటేష్ గౌడ్, మనరాబాద్ మండల అధ్యక్షుడు లాలేష్ గౌడ్, తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పర్సా సాయికుమార్, శ్రీకాంత్, బాయికాడ ముత్యాలు, గౌటి బాలేష్, స్వర్గాల నాగులు, ఎం. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి రామాయపల్లిలో ఘన నివాళులు

**ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రెటరీ శివ గౌడ్ హాజరు -- పూలేకు ఘన నివాళులు**



మెదక్ బ్యూరో నగర నిజం : మనోహరాబాద్ :మండల్ రామాయపల్లి జాతీయ రహదారి పక్కన ఉన్న పాపన్న శివాజీ చౌక్ వద్ద మహానుభావుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, రామాయపల్లి సర్పంచ్ జక్కుల సత్యనారాయణ, మనరాబాద్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాలేష్ గౌడ్, వి. రాజు గౌడ్, బీసీ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు- హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్

**తప్పుడు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ సీపీ హెచ్చరిక**

**శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజేష్ సారధ్యంలో పీస్ కమిటీ సమావేశం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైదరాబాద్ అడిషనల్ సీపీ హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(నగరనిజం ప్రతినిధి):తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ తీవ్రంగా హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలతో మతబిద్వేషాలు రెచ్చగొట్టే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజేష్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీస్ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్.... కుల మతాలకు అతీతంగా ప్రజలంతా మతసామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో హిందువులు,ముస్లింల తో పాటు క్రైస్తవులు, సిక్కులు ఇలా అందరూ పరమత బేధం లేకుండా దశాబ్దాలుగా మతసామరస్యంతో జీవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించే అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ హెచ్చరించారు. మరోవైపు ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టడానికి తప్పుడు ప్రచారాలతో ప్రజల మధ్యలో మతవిద్వేషాలు సృష్టించే అసాంఘిక శక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ తీవ్రంగా హెచ్చరించారు. అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి ఉంటున్న వారి మధ్యన విద్వేషాలు సృష్టించడానికి అసాంఘిక శక్తులు ప్రయత్నిస్తుంటాయని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించారు. శంషాబాద్ జోన్ పరిధిలో ఎక్కడైనా గాని చట్ట పరిధిలోనే సభలు, సమావేశాల తో పాటు ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుందని, అనుమతులు లేకుండా సభలు, సమావేశాల తో పాటు ర్యాలీలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా సభలు సమావేశాలు నిర్వహించే సందర్భంలో రెచ్చగొట్టే ప్రసంగాలు, మత విద్వేషాలు సృష్టించాలని చూసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఎవరైనా చట్ట పరిధిలో వివరించాలి తప్ప చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పమన్నారు. అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలంతా పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు పోలీసు అధికారులు, పీస్ కమిటీ నేతలు పాల్గొన్నారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
12 ఆదివారం,ఏప్రిల్,2026

# హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తు




మెదక్ 11 ఏప్రిల్ 2026ఈ నెల 13 వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కలెక్టరేట్ కార్యాలయంతో పాటు , మున్సిపాలిటీలలోమండలాలలో తాసిల్దార్ కార్యాలయలలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభల పనులలో అధికారుల నిమగ్నమైనందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు మున్సిపల్ ఏరియాలో మరియు తాసిల్దార్ కార్యాలయాల్లో వాయిదా వేసినట్టు తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# మహాత్మా జ్యోతిబాపూలే అందరికీ ఆదర్శప్రాయుడు

## - కాంగ్రెస్ నేత బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్-

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళి అర్పించిన బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్ తో పాటు వివిధ పార్టీల నేతలు**








రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(నగరనిజం ప్రతినిధి):అంటరానితనం నిర్మూలన, అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మహాత్మ జ్యోతిబాపూలే అలుపెరుగని పోరాటం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత మాజీ హోం మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మహాత్మ జ్యోతిబాపూలే చూపిన బాటలో నడుచుకోవాలని బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటం తో పాటు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నేత బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ తో పాటు, ముదిరాజ్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, తోట రాములు ముదిరాజ్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నేత శంకర్ మాదిగ, జిల్లా నేత కొత్తూరు రమేష్ మాదిగ, రాచమల్ల రమేష్ మాదిగ, పోతుగంటి సుధాకర్, శంషాబాద్ నేత చిన్న గండు భాస్కర్,టీడీపీ నేతలు జంగయ్య, శ్రీనివాస్, తదితర నేతలు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటం తో పాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ సీనియర్ నేత, తివంగత మాజీ హోం మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి ప్రధానా అనుచరుడు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్.... జ్యోతిబా పూలే సేవలను కొనియాడారు. మహిళల్లో నిరక్షరాస్యతను నిర్మూలించడంతోపాటు బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి ఎనలేనిదని ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలే చూపిన బాటలో నడుచుకోవాలని బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. నేటి తరానికి మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడని ఆయన పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల సాధన కోసం యువకులు కృషి చేయాలని బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడుచుకోవాలని బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నేతలు.... ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం**

**మహత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి -**

**తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా.సింగ్**




మెదక్ బ్యూరో: నగర నిజం: 11. ఏప్రిల్ 2026శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు.అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాపూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు.ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా , కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు ఉప్పల స్వామి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ, కేశవ అసోసియేషన్ అధ్యక్షులు శివ కృష్ణ గౌడ్ , జాతీయ సంఘం మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇమాంపురం వెంకటేష్ గౌడ్, బీసీ సంఘం అధ్యక్షుడు లాలేష్ గౌడ్బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# అమీన్‌పూర్‌లో ‘హైడ్రా’ విశ్వరూపం

**861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**రూ.15 వేల కోట్ల ఆస్తి రక్షణ**

**గ్రామస్తుల సంపూర్ణ మద్దతు**

**అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం**








నగర నిజం సంగారెడ్డి/అమీన్‌పూర్, ఏప్రిల్ 11:నగర శివార్లలో భూకబ్జాదారులపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ‘హైడ్రా’ భారీ ఆపరేషన్ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో చేపట్టిన ఈ చర్యల్లో భాగంగా సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూముల విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### అర్ధరాత్రి నుంచే కదలికలు.. భారీ బందోబస్తు

ముందస్తు ప్రణాళిక ప్రకారం తెల్లవారుజామునే హైడ్రా బృందాలు ఐలాపూర్ చేరుకున్నాయి. వందలాది మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, భారీ ప్రొక్లైనర్లు, యంత్రాలతో గ్రామంలోకి ప్రవేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.అధికారుల రాకతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నప్పటికీ, పరిస్థితిని పోలీసులు అదుపులో ఉంచారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేత -- ముఖీం గెస్ట్ హౌస్ నేలమట్టం

ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. ముఖ్యంగా:ఆరు అంతస్తుల భవనాన్ని కూల్చివేత ప్రారంభించారుఅడ్వకేట్ ముఖీం కుటుంబానికి చెందిన గెస్ట్ హౌస్, ఫామ్ హౌస్‌లను ధ్వంసం చేశారుప్రహరీ గోడలు, షెడ్లు, ఇతర అక్రమ నిర్మాణాలను తొలగించారుఅపార్ట్మెంట్లలో నివసిస్తున్న వారికి ముందస్తుగా నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

### 1263 ఎకరాల వివాదాస్పద ఇనాం భూములు

ఐలాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 1 నుంచి 220 వరకు ఉన్న సుమారు 1263 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదిగా రికార్డులు సూచిస్తున్నాయి. ఇందులో ఇప్పటికే దాదాపు 400 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న భూములను రక్షించడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతోంది.

### కోర్టు ఆదేశాల ఉల్లంఘన -- చర్యలకు కారణం

2013లో హైకోర్టు ఈ భూములపై ‘యథాతథ స్థితి’ (స్టేటస్ కో) ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కొందరు అక్రమార్కులు ప్లాట్లు చేసి విక్రయాలు చేపట్టినట్లు ప్రభుత్వం గుర్తించింది. కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగించడం వల్లే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

### గ్రామస్తుల మద్దతు -- పటాకులు, పాలాభిషేకం

ఈ ఆపరేషన్‌కు స్థానిక గ్రామస్తులు విశేష మద్దతు ప్రకటించడం ప్రత్యేకంగా నిలిచింది. ప్రభుత్వ భూములను కాపాడాలని పెద్ద ఎత్తున ప్లకార్డులు పట్టుకుని ప్రజలు ర్యాలీలు నిర్వహించారు. కొందరు యువకులు పటాకులు పేల్చి ఆనందం వ్యక్తం చేయగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ మద్దతును తెలియజేశారు.

### పేదలకు భరోసా -- కబ్జాదారులపై కఠిన చర్యలు

ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించబోమని అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా ఆక్రమించిన ఖాళీ ప్రభుత్వ భూములను మాత్రమే స్వాధీనం చేసుకుంటున్నట్లు చెప్పారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



ఫెన్సింగ్ ఏర్పాట్లు -- భూముల సంరక్షణకు చర్యలు

అక్రమ నిర్మాణాలను తొలగించిన వెంటనే సుమారు 830 ఎకరాల భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని హైడ్రా నిర్ణయించింది. భూములపై మరలా కబ్జా జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ‘ఇది ప్రభుత్వ భూమి’ అనే బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

### “మరో నాలుగు రోజులు కొనసాగుతుంది”

హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ,ప్రభుత్వ భూములను రక్షించడం మా బాధ్యత. కోర్టు తుది తీర్పు వచ్చే వరకు భూములు యథాతథ స్థితిలో ఉండాలి. ఐలాపూర్‌లో కూల్చివేతలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయి,” అని తెలిపారు.ఉద్రిక్తత -- ఉత్కంఠ మధ్య కొనసాగుతున్న ఆపరేషన్ఒకవైపు గ్రామస్తుల మద్దతు, మరోవైపు కూల్చివేతలతో ప్రభావితుల ఆందోళనల కారణంగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచుతూ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నారు.ం

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తూప్రాన్‌లో సఫాయి కార్మికుల ఆవేదన

**ఎండాకాలంలో పనివేళలు సడలించాలని వినతి**


**టార్గెట్ పూర్తి చేస్తామంటూ హామీ**



మెదక్ బ్యూరో తూప్రాన్, ఏప్రిల్ 11: మండుతున్న ఎండల నేపథ్యంలో పనివేళలు సడలించాలని తూప్రాన్ మున్సిపల్ సఫాయి కార్మికులు అధికారులను కోరుతున్నారు. పని భారం ఎంత ఉన్నా టార్గెట్‌ను పూర్తి చేస్తామని, అయితే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విధులు నిర్వహించేందుకు అనుమతించాలని వారు వినతిపత్రం సమర్పించారు.కార్మికుల వివరాల ప్రకారం, ఇటీవల ఎండల కారణంగా ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి. నిన్న రావెల్లి ప్రాంతానికి చెందిన కార్మికుడు పద్మారావు విధుల మధ్యలోనే సొమ్మసిల్లి పడిపోగా, మరొక రోజు తూప్రాన్‌కు చెందిన మహిళా కార్మికురాలు బైక్‌పై వెళ్తూ చక్కరతో కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ సంఘటనలు కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ఇక నర్సాపూర్, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఎండలను దృష్టిలో ఉంచుకుని ఒక పూట పని విధానం అమలు చేస్తున్నారని కార్మికులు పేర్కొన్నారు. అదే విధానాన్ని తూప్రాన్‌లో కూడా అమలు చేయాలని కోరగా, అధికారులు రెండు పూటల పనిని కొనసాగించాలని సూచించడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని వారు తెలిపారు.శనివారం ఉదయం విధులు ముగించుకుని వెళ్లే సమయంలో మున్సిపల్ అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారని, అవసరమైతే తమ స్థానంలో ఇతర లేబర్‌ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. ఎండల్లో ఉదయం, సాయంత్రం రెండుపూటలుగా పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారని, ఇది తమ ఆరోగ్యానికి ప్రమాదకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్న ఈ పరిస్థితుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకుని తమను ఆదుకోవాలని తూప్రాన్ మున్సిపల్ సఫాయి కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## యాదాద్రి స్వర్ణగిరి దర్శనం చేసిన ఎస్ఎల్ఎన్ గ్రూప్ యాజమాన్యం





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ యాజమాన్యం ఆధ్వర్యంలో యాదాద్రి స్వర్ణగిరి వద్ద శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ ప్రాంతంలో జాలింగం రాకేష్ సోదరి, డైరెక్టర్ కిరణ్మయి ప్రారంభించిన కొత్త వెంచర్ విజయవంతం కావాలని ఈ దైవదర్శనాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు సమష్టిగా స్వామివారిని దర్శించుకుని, వ్యాపార అభివృద్ధి, కుటుంబ సౌఖ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణగిరి పరిసరాల్లో భక్తి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తమ కొత్త వెంచర్‌లో సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా రేట్లు నిర్ణయించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సులభంగా ఉపయోగించుకునేలా ఈ వెంచర్‌ను రూపొందించామని, అందరూ వచ్చి వెంచర్‌ను పరిశీలించి తమ సూచనలు ఇవ్వాలని కోరుకున్నారు.కార్యక్రమంలో భాస్కర్, సాయి, సురేందర్, రాము, సత్యనారాయణ, మల్లేష్, హైమ, మేఘన, శ్రీనివాస్, చారి, హరి, సతీష్ తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు.

## జూబ్లీ హిల్స్‌లో మలబార్ బంగారం వజ్రాల ఆభరణాల దుకాణం ప్రారంభం సినీనటి కరీనా కపూర్ ఖాన్ పాల్గొన్నారు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ రోడ్ నెంబర్ 10లో ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ బంగారం వజ్రాల ఆభరణాల కొత్త దుకాణాన్ని ప్రముఖ సినీనటి కరీనా కపూర్ ఖాన్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కరీనా కపూర్ ఖాన్ మాట్లాడుతూ, 1993లో ఎం.పీ. అహమ్మద్ స్థాపించిన ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. అనేక దేశాలలో వందల సంఖ్యలో దుకాణాలతో విస్తరించి, వినియోగదారులకు నాణ్యత, స్వచ్ఛతకు హామీ ఇస్తోందన్నారు.సాంప్రదాయ మరియు ఆధునిక రూపకల్పనలలో బంగారం, వజ్రాల ఆభరణాలు విస్తృతంగా అందుబాటులో ఉండటంతో పాటు, సరసమైన ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. హాల్‌మార్క్ బంగారం, ప్రమాణిత వజ్రాలు, మార్పిడి సదుపాయాలు వినియోగదారులకు మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యానికి కరీనా కపూర్ ఖాన్ అభినందనలు తెలియజేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలు ఈ దుకాణాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న ప్రత్యేక అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. దుకాణం ప్రతిరోజూ ఉదయం నుండి రాత్రి వరకు పనిచేస్తుందని తెలిపారు.

# మీ హెల్తి జూసెస్ లో స్వచ్ఛమైన చెరుకు రసం, వాటర్ మెలన్ జ్యూస్













లాలాపేట్/నగర నిజం : లాలాపేట్ మెయిన్ రోడ్ హెచ్. పి పెట్రోల్ బంక్ ఎదురుగా ప్రొప్రైటర్ వెంకటేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మీ హెల్తి జూసెస్ లో స్వచ్ఛమైన చెరుకు రసం, వాటర్ మెలన్ జ్యూస్ హోల్ సేల్ అతి తక్కువ ధరల్లో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ వెంకటేష్ మాట్లాడుతూ మావద్ద సేంద్రీయ పద్ధతిలో పండించిన స్వచ్ఛమైన చెరుకు రసం, వాటర్ మెలన్ జ్యూస్, బట్టర్ మిల్క్ హోల్ సేల్ ధరల్లో నో ఐస్, నో షుగర్, నో వాటర్ తో లభిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇడ్లీ, దోశ బ్యాటర్లు కూడా లభిస్తున్నట్లు తెలియజేశారు. చెరుకు రసం, పుచ్చకాయ రసం తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అందులో విపరీతమైన పోషకాలు ఉంటాయని అన్నారు. ఇలాంటి ధరలు నగరంలో ఎక్కడా లేవని అన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన జ్యూస్ లను అందించడమే లక్ష్యంగా ఇక్కడ ఈ మీ హెల్తీ జ్యూస్ సెంటర్ ను ప్రారంభించామని అన్నారు. ప్రారంభించిన ఆనతి కాలంలోనే ప్రజల విశేషంగా ఇక్కడికి విచ్చేస్తున్నారని అన్నారు. కావున అందరూ ఇక్కడికి విచ్చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9110344996 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# ఐటిసి సన్‌ఫీస్ట్ ఫార్మాలైట్ షుగర్ ఫ్రీ కుకీస్ ఆవిష్కరణ




హైదరాబాద్ ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి): భారతదేశపు చిరుతిళ్ళ మార్కెట్ స్థిరంగా ఆరోగ్యకరమైన, మరింత విచక్షణకలిగిన ఎంపికలవైపు మారుతుండగా, బెటర్ ఫర్ యు బిస్కెట్ల శ్రేణి ఐటిసి ఫుడ్స్ నుండి వచ్చే ఐటిసి సన్?ఫీస్ట్ ఫార్మాలైట్, సరికొత్త షుగర్ ఫ్రీ కుకీస్ శ్రేణి ప్రారంభముతో తన పోర్ట్?ఫోలియోను విస్తరిస్తోంది. ఈ ప్రారంభము ఐటిసి 'హెల్ప్ ఇండియా ఈట్ బెటర్' ఆశయానికి అనుగుణంగా ఉంటుంది. రుచి లేదా ఆనందాల విషయములో ఎలాంటి రాజీ లేకుండాతాము రోజూ తీసుకునే చిరుతిళ్ళలో చక్కెర గురించి పునరాలోచన చేసే వినియోగదారుల కోసంఈ కొత్త శ్రేణి తయారుచేయబడింది. ఈ శ్రేణి, చాకో నట్ కుకీస్ మరియు హేజెల్ నట్ ఓట్స్ కుకీస్ అనే రెండు రుచికరమైన రకాలను ప్రవేశపెడుతోంది. ఇది అధిక ప్రోటీన్ వనరు మరియు ఎలాంటి ట్రాన్స్-ఫ్యాట్ ఉండదు, అలాగే హేజిల్ నట్ ఔ ఓట్స్ రకము లాక్టోస్ రహితమైనది కూడా. ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ విభాగ హెడ్ సూరజ్ కథూరియా మాట్లాడుతూసన్‌ఫీస్ట్ ఫార్మాలైట్ వద్ద, మేము విచక్షణ కలిగిన స్నాకింగ్ ఎప్పుడు ఆనందాల మూల్యం చెల్లించకూడదు. మా షుగర్ ఫ్రీ కుకీస్ శ్రేణి ప్రారంభముతో, మేము గొప్ప, సంతృప్తికరమైన కుకీ అనుభవాన్ని అందిస్తూనే, గిల్ట్ ఫ్రీ స్నాకింగ్ కొరకు పెరుగుతున్న అవసరాన్ని తీరుస్తున్నామన్నారు. ఐటిసి ఫుడ్ సైన్సెస్ హెడ్ డాక్టర్ శాంతను దాస్"నమ్మకమైన ఒక ఆహార బ్రాండ్ గా, ఈనాటి వినియోగదారుల ఆకాంక్షలను అర్థంచేసుకోవడం, మా పరిశోధన మరియు అభివృద్ధి నైపుణ్యము ద్వారా వాటిని అర్థవంతమైన పరిష్కారాలుగా మార్చడం మా బాధ్యత అని చెప్పారు. సన్?ఫీస్ట్ ఫార్మాలైట్ షుగర్ ఫ్రీ కుకీస్ తో, మేము వినియోగదారులు ఇష్టపడే రుచి మరియు ఆకృతిని పరిరక్షిస్తూ షుగర్ ఫ్రీ అయిన కుకీస్ ను తయారుచేయుటకు పటిష్టమైన ఆహార శాస్త్రం మరియు సూత్రీకరణ సామర్థ్యాలను వర్తింపజేసామన్నారు.

## మహనీయుల ఆశయాలు కొనసాగించాలి డిప్యూటీ రీజినల్ మేనేజర్ శంకర్



హయత్ నగర్, 11 ఏప్రిల్ (నగర నిజం) :హయత్నగర్ 1 డిపోలో మహాత్మ జ్యోతిరావు పూలె 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సహాయ రీజినల్ మేనేజర్ శంకర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలె బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం విద్య ఎంతో ముఖ్యమని గుర్తించి వారికి విద్యను అందించేందుకు పూలె కృషి చేశారని చెప్పారు. సావిత్రి బాయి పూలేను చదివించి ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుందని వివరించారు.మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్లు సరస్వతి, శ్రీనివాస్, నర్సింహా, వామనరెడ్డి, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నగరనిజం

12 ఆదివారం,ఏప్రిల్,2026

# మునగనూరులో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ










మునగనూరు, ఏప్రిల్ 11 (నగర నిజం) : మునగనూరు హిందూ సమ్మేళన సంచాలన సమితి ఆధ్వర్యంలో మునగనూరు బస్తీ వేదికగా హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త యోగేష్ ప్రభు స్వామీజీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహక సభ్యులు బూజుల శ్రీధర్ రెడ్డి, జాతీయవాద జర్నలిస్టు దేవికా రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో యువత ధార్మిక విలువలను అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. సమాజంలో విభేదాలు లేకుండా ఐకమత్యంతో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలాగే మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో ముఖ్యమని, కుటుంబ స్థాయిలోనే మంచి సంస్కారాలు పెంపొందించాలని తెలిపారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అవసరమని చెప్పారు. ఈ తరహా సమ్మేళనాలు సమాజంలో చైతన్యం పెంపొందించడానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులతో అలరించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం నాయకులు, మునగనూరు మహిళలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చుట్టుపక్కల కాలనీలైన తులసివనం, మల్లికార్జున నగర్, మైత్రి కాలనీ, టెలిఫోన్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, వెంకటేశ్వర్ కాలనీ, శివ సాయిరాం కాలనీ, డివిఎస్ఎన్ కాలనీ, ద్వారకా



నగర్, రామానుజన్ నగర్, యాదాద్రి నగర్, వేద విద్యానగర్, న్యూ వేద విద్యానగర్, బృందావన్ కాలనీ, క్రీనీస్ కాలనీ, గణేష్ గార్డెన్, అంజనాపురి కాలనీ, బాలాజీ నగర్, మానస టౌన్షిప్, జై సూర్య నగర్, కమిటీ సభ్యులు, మహిళా విభాగ కార్యకర్తలు, తదితర ప్రాంతాల ప్రజలు భారీగా హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చివరగా నిర్వాహకులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.









## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: 11 ఏప్రిల్: సైనిక్పురి ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కార్తీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కార్తీ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. స్త్రీ విద్యా హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమైందన్నారు. బాల్య వివాహాలను అడ్డుకొని, వితంతు వివాహాలను ప్రోత్సహించిన మహనీయుడు అని కొనియాడారు. మూఢ విశ్వాసాలను వ్యతిరేకిస్తూ సమాజంలో సమానత్వం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, దుర్గా ప్రసాద్, నరేష్ రెడ్డి, మధుగౌడ్, మల్లి రెడ్డి తదితర ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**

## పెద్ద షాపూర్ లో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పూలేకు ఘనంగా నివాళి అర్పించిన సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తదితర నేతలు**

**పూలే అడుగుజాడల్లో నడుచుకోవాలని సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ పిలుపు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(నగరనిజం ప్రతినిధి):మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పెట్టుకొని సమ సమాజ నిర్మాణం కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి ఎనలేనిదని సునీత సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నాడు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు జ్యోతిబాపూలే చిత్రపటానికి సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ నందు ముదిరాజ్ తదితర పంచాయతీ సభ్యులు, స్థానిక నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పిల్లలకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్.... సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించడానికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన ఘనత మహాత్మ జ్యోతిబాపూలేకు దక్కిందన్నారు. నిరక్షరాస్యత నిర్మూలన కోసం పూలే చేసిన కృషి మరువలేనిది అన్నారు. సమాజ హితమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేసిన జ్యోతిబాపూలే ఆశయాలు అందరికీ ఆదర్శం అని సునీత సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జ్యోతిబాపూలే ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, ప్రస్తుత ఉపసర్పంచ్ నందు ముదిరాజ్, పంచాయతీ సభ్యులు కేశంపేట నవీన్, జిల్లా శ్రీనివాస్, కిషోర్ గౌడ్, కొమ్మ గళ్ళ ఆనంద్, కేశంపేట చంద్రకాంత్, నాగం గిరి, జైశ్రీరామ్, పూజ, కే బాలరాజ్, అఖిల్ తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాత్సల్య స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నూతన భవన ప్రారంభం








మేడ్చల్, 11 ఏప్రిల్ (నగర నిజం) : వాత్సల్య స్కూల్ మొదటి వార్షికోత్సవం, నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 10న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దామోదర రామచందర్, జాన్ వెస్లీ, మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, అమర్ సింగ్, మలిపెద్ది వెంకటరామిరెడ్డి, పసుపులేటి శశాంక్, భూపాల్ పాల్గొన్నారు. వారు నూతన భవనాన్ని ప్రారంభించి, తరగతి గదులు, సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన ఈ భవనం విద్యాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.అలాగే మాజీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు కార్యక్రమంలో పాల్గొని స్కూల్ నిర్వహణను అభినందించారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సాయంత్రం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభకు అతిథులు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య కూడా పాల్గొన్నారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ లహరి, చైర్మన్ సుమన్ మాట్లాడుతూ... భవిష్యత్తులో మరింత ఆధునిక సదుపాయాలతో విద్యార్థులకు ఉత్తమ విద్య అందించే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# మునగనూరు టెలిఫోన్ కాలనీలో అభివృద్ధి జోరు

## అధ్యక్షురాలిగా సౌజన్య భారతి తొలి ఏడాది విజయవంతం











మునగనూరు, 11, ఏప్రిల్ (నగర నిజం) :మునగనూరు టెలిఫోన్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా కే. సౌజన్య భారతి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కాలనీవాసులు ఆమె సేవలను ప్రశంసించారు. మహిళా నాయకత్వంలో కాలనీ గత ఏడాది కాలంగా విశేష అభివృద్ధిని సాధించిందని నివాసితులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఏడాది కాలంలో కాలనీలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచారు. ఇంకా డ్రైనేజీ సౌకర్యం లేని రోడ్ల సమస్యల పరిష్కారానికి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో తరచూ సంప్రదింపులు కొనసాగిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు.పరిశు భ్రతకు పెద్దపీట వేస్తూ క్రమం తప్పకుండా చెత్త సేకరణ, కాలువల డీ-సిల్టింగ్ పనులు నిర్వహిస్తున్నారు. హరిత కార్యక్రమంలో భాగంగా కాలనీ రోడ్ల ఇరువైపులా మొక్కలు నాటించి వాటి సంరక్షణను స్వయంగా పర్యవేక్షిస్తూ పచ్చదనాన్ని పెంచుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను శుభ్రపరిచి చిన్న తోటలుగా అభివృద్ధి చేసే ప్రయత్నాలు కూడా ప్రారంభించారు.కాలనీవాసుల భద్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, రాత్రి వేళల్లో సరిపడా వెలుతురు కోసం ఎల్ఈడి వీధి దీపాలను పునరుద్ధరించారు. అదనంగా కొత్తగా కొన్ని లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా చీకటి ప్రదేశాలను తగ్గించారు. మహిళలు, వృద్ధులు సురక్షితంగా సంచరించే వాతావరణాన్ని కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పెద్దలు, మహిళలు, పిల్లల కోసం పలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. రక్తపోటు, చక్కెర వ్యాధి పరీక్షలు, కంటి పరీక్షలు వంటి సేవలు అందించడంతో కాలనీవాసులకు ఉపయోగపడింది. అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించేందుకు కాలనీ స్థాయిలో సహాయక బృందాన్ని కూడా ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించేందుకు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళల కోసం సాంస్కృతిక పోటీలు, చీరల ప్రదర్శనలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీసే వేదికను కల్పించారు. పిల్లల కోసం క్రీడా పోటీలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని పెంచారు.స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులతో సమన్వయం చేస్తూ నీటి సరఫరా, వీధి శుభ్రత, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ముందున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వెంటనే చర్యలు తీసుకునే విధానాన్ని అమలు చేస్తున్నారు.పిల్లలు, పెద్దల వినోదం కోసం పార్క్ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు మిగిలిన పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఈ సందర్భంగా సౌజన్య భారతి మాట్లాడుతూ కాలనీవాసుల సహకారం, కార్యవర్గ సభ్యుల మద్దతుతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టెలిఫోన్ కాలనీని ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.తొలి ఏడాదిని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆమెను కాలనీ పెద్దలు, మహిళలు, యువత అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే తీరులో అభివృద్ధి కొనసాగించాలని కోరారు.













